క్లుప్తంగా

ఎరువుల దుకాణాల తనిఖీ

నూజివీడు: ఎరువులు, పురుగుమందుల డీలర్లు ఈ పోస్ మిషన్ ద్వారా బయోమెట్రిక్ విధానంలో మాత్రమే ఎరువులను విక్రయించాలని కోట రామచంద్రాపురం ఏడీఏ బుజ్జి బాబు పేర్కొన్నారు. నూజివీడు మండలంలో సోమవారం ఇంటర్నల్ స్క్వాడ్ తనిఖీలను నిర్వహించారు. అనంతరం ఎరువులు, పురుగు మందుల వ్యాపారులకు సమావేశాన్ని నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ షాపుల వద్ద ఎరువుల ధరలు, స్టాకు వివరాలను రైతులకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. డీలర్లందరూ రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని భాస్కర ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులో రికార్డులను పరిశీలించారు. అనంతరం గోడౌన్‌లోని ఎరువుల స్టాకు నిల్వలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఆలూరు చాముండేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

టయోటా 'న్యూ క్యామ్రీ' వాహన శ్రేణి ఆవిష్కరణ



భవానీపురం(విజయవాడపశ్చిమ): టయోటా కిర్లోస్కర్ మోటార్ వాహనాల అధీకృత డీలర్ అయిన పృథ్వీ టయోటా గొల్లపూడి షోరూమ్‌లో టయోటా 'న్యూ క్యామ్రీ' వాహన శ్రేణి ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పృథ్వీ టయోటా సీఈఓ పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ టయోటా కొత్త న్యూ క్యామ్రీలో 2.5 లీటర్, 4 సిలెండర్ ఇంజన్ ఉంటుదని, అది గరిష్టంగా 222 బీహెచ్‌పీ శక్తిని, 221 ఎన్ఎం టార్క్ ఉత్పత్తిని అందిస్తుందని తెలిపారు. లీటర్‌కు 25 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని అన్నారు. ఇందులో స్పోర్ట్స్ ఎకో, నార్మల్ అనే మూడు డ్రైవింగ్ మోడ్లు ఉన్నాయన్నారు. టయోటా న్యూ క్యామ్రీ 6 కలర్ ఆప్షన్లలో లభిస్తుందని చెప్పారు. ఏడీఏఎస్, 10 అంగుళాల డిస్‌ప్లే, 360 డిగ్రీల కెమెరా కలిగి ఉంటుందన్నారు. కార్యక్రమంలో పృథ్వీ టయోటా కిర్లోస్కర్ మోటార్స్ ఫీల్డ్ మేనేజర్ చేమన్ శర్మ నవల, ఎండీ పృథ్వీ చంద్ర, జీఎం భాను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

- డెప్యూటీ డీఎంహెచ్ఓ ఉషారాణి
- నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

జి.కొండూరు: వ్యక్తిగత పరిశుభ్రత వలన సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని డెప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ జె. ఉషారాణి అన్నారు. చెవుటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రసన్నరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కె.తాడేపల్లి(విజయవాడరూరల్): జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా కొత్తూరు తాడేపల్లి గ్రామంలోని సోమవారం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు పీహెచ్‌సీ డాక్టర్ మాధురీదేవి అల్బెండజోల్ టాబ్లెట్స్‌ను వేశారు. గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అల్బెండజోల్ ను వాడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ గోపాల్, వైద్యసిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైలవరం: ఆరోగ్యం పట్ల జాగ్రత వహించాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మందులు సోమవారం ఆరోగ్య సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి నులిపురుగుల నివారణకు మందులు వాడాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి ఆఫీసర్ ఎస్.ఉమామహేశ్వరరెడ్డి, చంద్రాల పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మైలవరం: మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ డీవార్మింగ్ డే సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్‌టాబ్లెట్స్‌ను పంపిణీ చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీ రంగారావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వి.ఫణికుమార్, యూత్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ మేజర్ మన్నే స్వామి, కే హరిబాబు, జి.కొండూరు మండల హెల్త్ డిపార్ట్‌మెంట్ పి.కిశోర్, ఆశా వర్కర్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

నూజివీడు: పిల్లల్లో వచ్చే రక్తహీనత, కడుపులో నొప్పి నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ఒక్కటే మార్గమని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎం.నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మీర్జాపురం హైస్కూల్‌లో జాతీయ నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. గొల్లపల్లి హైస్కూల్‌లో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వైద్యాధికారి శ్రీనివాస్ గౌతమ్ ప్రారంభించారు. వైద్యాధికారి షేక్ నజ్మా, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, పద్మావతి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



చెవుటూరు జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలను వేస్తున్న ఉషారాణి



నూజివీడు బాలికల హైస్కూల్‌లో మాత్రలు వేస్తున్న డెప్యూటీ డీఎం,హెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణరావు

చాట్రాయి: మండల గ్రామాల్లో సోమవారం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగుల నివారణకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో మందులు పంపిణీ చేసినట్లు పీహెచ్‌సీ వైద్యులు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎంఈవో బ్రహ్మచారి పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాల్టీలో సోమవారం వైద్యశాఖ సిబ్బంది జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్నం భోజన చేసిన అనంతరం విద్యార్థులకు ఆల్‌బెండజోల్ ట్యాబ్‌లెట్లు వేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

తిరువూరురూరల్: మండలంలోని చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పిల్లలకు నులిపురుగు నివారణ మందులను సోమవారం పంపిణి చేశారు. 30 ప్రభుత్వ పాఠశాలలు, 26 అంగన్‌వాడీ కేంద్రాల్లో 2,359 మంది పిల్లలుండగా, 2244 మందికి ఈ మాత్రలు వేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి పూజిత, సూపర్‌వైజర్ మధుసూదనరెడ్డిల ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఆయాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిగిలిన విద్యార్థులకు 17న ఈ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు.

తిరువూరు: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో 13,425 మందికి సోమవారం ఆల్‌బెండజోల్ మాత్రలు వేశారు. మొత్తం 13,598 మందికి ఈ మాత్రలు వేయాల్సి ఉండగా, మిగిలిన వారికి ఈ నెల 17న అందజేస్తామని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి రేష్మాబేగం తెలిపారు. ఆరోగ్య పర్యవేక్షకుడు రవి, హెల్త్ విజిటర్ ఆశాబీ, ఏఎన్ఎంలు, వార్డు ఆరోగ్య కార్యదర్శులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూజివీడు: అల్బెండజోల్ మాత్రలను వేసుకోవడం ద్వారా పిల్లలను నులిపురుగుల బారి నుంచి కాపాడవచ్చని నూజివీడు డెప్యూటీ డీఎం, హెచ్ఓ డాక్టర్ ఆర్.లక్ష్మీనారాయణరావు పేర్కొన్నారు. సోమవారం నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో ఆయన ప్రారంభించారు. నూజివీడు డివిజన్‌లో 97,051 మందికి గాను 94,973 మందికి నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, బంగినపల్లి తోట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి తుమ్మల సురుచి, హెచ్‌వీ కుమారి, ఆశావర్కర్లు పాల్గొన్నారు. పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో కోనేరుపేట యూపీహెచ్‌సీ వైద్యాధికారి కొలుసు సౌమ్య పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ముసునూరు: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ముసునూరు, రమణక్కపేట పీహెచ్‌సీల బృందం ఆధ్వర్యంలో పాఠశాలల్లో పీహెచ్‌సీల వైద్యులు షకీనా ఇవాంజిలిన్, కరీముల్లా చిన్నారులకు నులి పురుగుల నివారణ మందులు వేశారు. సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వైద్య ఖర్చులకు సాయం

విస్సన్నపేట: స్థానిక వికాస్ టెక్నో స్కూల్లో పదో తరగతి చదువుతున్నవిద్యార్థి బోన్ క్యాన్సర్ వ్యాధికి గురికాగా, అతని వైద్యఖర్చుల నిమిత్తం తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం ఆర్థికసాయం అందజేశారు. ఏలూరు జిల్లా చింతలపూడికి చెందిన కొట్టే రంజిత్‌కుమార్ బోన్ క్యాన్సర్ వ్యాధి చికిత్స నిమిత్తం వికాస్ విద్యా సంస్థల అధినేత ఎన్. నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రూ.1.70 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. పాఠశాల డైరెక్టర్ వేమనకుమారి, ప్రిన్సిపాల్ గోపీ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవరావు పాల్గొన్నారు.



పేదల పొట్టకొట్టిన కూటమి ప్రభుత్వం

తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి స్వామిదాసు

తిరువూరు: ఎన్నికల్లో గెలవడానికి అలవి కాని వాగ్దానాలిచ్చిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చాక చేతులెత్తేసి పేదలకు తీరని అన్యాయం చేశారని వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు విమర్శించారు. గంపలగూడెం మండల పార్టీ కార్యకర్తల సమావేశం సోమవారం తోటమూలలో స్వామిదాసు అధ్యక్షతన జరిగింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు పేదరిక నిర్మూలన ధ్యేయంగా ప్రవేశపెట్టిన పలు పథకాలు సత్ఫలితాలిస్తున్న తరుణంలో ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. జగన్ కంటే మెరుగైన పాలన అందిస్తామని బీరాలు పలికిన సీఎం చంద్రబాబు ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని చేతులెత్తేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గెలిచిన 8 నెలల్లోనే ప్రజల వ్యతిరేకత ఎదుర్కొంటున ప్రభుత్వంపై ఆందోళనలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. వైఎస్సార్ సీపీ అధిష్టానం ఆదేశాల మేరకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, పార్టీ పిలుపు ఇచ్చినపుడు కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు. కార్యకర్తల సూచన మేరకు కావూరి వినయ్‌కుమార్‌ను గంపలగూడెం మండల పార్టీ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానానికి ప్రతిపాదించినట్లు స్వామిదాసు ప్రకటించారు. నియోజకవర్గ పార్టీ ఎన్నికల పరిశీలకుడు నరెడ్ల వీరారెడ్డి, గంపలగూడెం మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు శామ్యూల్, నాయకులు చెన్నకేశవరెడ్డి, శేషగిరిరావు, చెరుకు నరసారెడ్డి, ఆలపాటి ఉమామహేశ్వరరావు, మందపాటి ఉమమాహేశ్వరరెడ్డి, బొల్లా కరుణాకర్, కోట దాసు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



వినయ్‌కుమార్‌ను అధిష్టానానికి ప్రతిపాదించామని ప్రకటిస్తున్న స్వామిదాసు

బైక్, కారు ఢీ.. ఇద్దరికి గాయాలు

మైలవరం: మండలంలోని చంద్రాల శివారులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. సేకరించిన వివరాల ప్రకారం.. మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన ఓర్సు వెంకటేశ్వరరావు, కుంచం వెంకట్రావు సొంత పనిపై నూజివీడు ప్రయాణమై వెళుతున్నారు. మైలవరం మండలం చంద్రాల ఎస్ఎస్‌పీ కాలువ దాటిన తరువాత రెండు గట్ల మధ్య మెరక వద్ద నూజివీడు వైపు నుంచి వేగంగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి సీరియస్‌గా ఉండి కోమాలోకి వెళ్లినట్లుగా తెలిసింది. కాగా గాయపడిన వారిని నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. కాగా కారు యజమాని పరారీలో ఉన్నాడు. దీనిపై మైలవరం పోలీస్‌లను వివరణ కోరగా అది మైలవరం పరిధిలోకి రాదని, నూజివీడు పరిధిలో నిదన్నారు.

కేసు నమోదు..

నూజివీడు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఘటనపై ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు నూజివీడు రూరల్ ఎస్ఐ లక్ష్మణ్‌బాబు సోమవారం రాత్రి తెలిపారు.

రహదారి భద్రత నిబంధనలు పాటించాలి

తిరువూరు: విద్యార్థులు, యువకులు బస్సుల్లో ప్రయాణించేటపుడు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని తిరువూరు ఆర్టీసీ డిపో మేనేజరు సుబ్రహ్మణ్యం కోరారు. స్థానిక ఆర్టీసీ బస్‌స్టాండులో సోమవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. బస్సులో ప్రయాణించేటపుడు తోటి ప్రయాణికులతో, ఆర్టీసీ సిబ్బందితో మర్యాదగా మెలగాలని, బస్సు ఆగినపుడు ఎక్కడం, దిగడం చేయాలని కోరారు. ఆర్టీసీ బస్సులను ఆదరించి గ్రామీణ ప్రాంతాలకు బస్సు సర్వీసులు పెరగడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు దోహదపడాలని విజ్ఞప్తిచేశారు. సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆశాజ్యోతి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సురక్ష కమిటీకి విరాళం



తిరువూరు: నేరాల నియంత్రణలో భాగంగా ఏర్పాటు చేసిన సురక్షా కమిటీకి తిరువూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొత్తూరు గంగాధర్ సోమవారం రూ.లక్ష విరాళం అందజేశారు. పట్టణంలోని ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలకు ఈ విరాళాన్ని వినియోగించనున్నట్లు పోలీసులు తెలిపారు. దుకాణదారులు నేరాల నివారణకు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సత్యనారాయణ కోరారు.

క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

నూజివీడు: క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలు ఏమాత్రం కనబడినా వెంటనే దగ్గరలోని ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని టీబీ ప్రాజెక్టు రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టీ రమేష్ పేర్కొన్నారు. మండలంలోని గొల్లపల్లిలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తుల ఇళ్లకు సోమవారం ఆయన వెళ్లి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వద్దకు వెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని తగిన విధంగా మందులు వాడితే ఆరు నెలల్లో క్షయ వ్యాధి తగ్గిపోతుందన్నారు. మందులను ప్రభుత్వమే ఉచితంగా అందజేస్తుందన్నారు. క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మందులను రెగ్యులర్‌గా వాడటంతో పాటు బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎం.నాగేశ్వరరావు, టీబీ క్లినిక్ వైద్యాధికారి ఏ.దుర్గాభవాని, గొల్లపల్లి వైద్యాధికారి పీ శ్రీనివాస్ గౌతమ్, హెల్త్ సూపర్‌వైజర్ గూండ్రు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళపై సారా వ్యాపారి దాడి

ఆగిరిపల్లి: మండలంలోని నెక్కలం గొల్లగూడెంలో ఓ మహిళపై సారా వ్యాపారి, అతని భార్య దాడి చేసి గాయపరిచారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం .. మల్లవల్లి విష్ణు నెక్కలం గొల్లగూడెంలో సారా వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అతని వద్ద ఇద్దరు వ్యక్తులు సారా తాగి వచ్చి గుండ్ల సుశీల ఇంటి ఎదురుగా వచ్చి వాంతులు చేసుకున్నారు. ఇంటి పక్కన సారా అమ్మడం ఏంటని సుశీల వారిని అడిగి, శుభ్రం చేస్తుండగా విష్ణు అతని భార్య లక్ష్మి సుశీలను దుర్భాషలాడి, రాయి, కర్రలతో ఆమెపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచారు. బాధితురాలు సుశీల ఫిర్యాదు మేరకు ఎస్ఐ శుభ శేఖర్ కేసు నమోదు చేశారు.

సవరణ

ఈ 10-01-2025 సాక్షి దినపత్రిక ... Ms Shriram Finance Limited ... ... చింతల వెంకటరెడ్డి, అడ్వకేట్ & నోటరి ... సెల్: 94407 04148

ప్రకటన

... M/s Shriram Finance Limited ... చింతల వెంకటరెడ్డి, అడ్వకేట్ & నోటరి ... తేది: 10-02-2025 ... సెల్: 94407 04148

ప్రకటన

నా క్లయింట్ M/s .Shriram Finance Ltd,LABBIPET Branch, VJA, వారి సంబంధించి ... కృష్ణాజిల్లా, జి.కొండూరు మం. కోడూరు కాపురస్థులు జంగం ... గారి కుమారుడు జంగం ప్రవీణ్ గారు దస్తావేజు నెంబర్ 4794 / 2021- SRO-మైలవరం ద్వారా పొందిన ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని నా క్లయింట్ కు మార్టుగేజు చేయుటకు జంగం ప్రవీణ్ గారి పేరు మీద లోన్ పొందుచున్నారు . ... 7 రోజులలో regd.post విత్ ack due ద్వారా తెలియజేయగలరు. ...

షెడ్యూలు : కృష్ణాజిల్లా, జి.కొండూరు మండలం, మైలవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా, కోడూరు గ్రామ పంచాయితీ లో చేరిన కోడూరు గ్రామ RS.నెం. 202/7లు, ... దక్షిణం: జంగం మురళీకృష్ణ ... ఉత్తరం: ...

Y. VIJAYA KUMAR, Advocate,
20-4-21, Near Lotus Land Mark, Santhi Nagar,
VIJAYAWADA - 3. Ph : 99490 77010

144 మందికి కంటి పరీక్షలు



చాట్రాయి: చనుబండలో సోమవారం శ్రీ భగవాన్ సత్య సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో నూజివీడు గిఫర్డ్ మెమోరియల్ కంటి ఆస్పత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్యులు కె. ప్రభుదాస్ 144 మందికి కంటి పరీక్షలు చేసి 52 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. గ్రామ సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, మోరంపూడి శ్రీనివాసరావు, ట్రస్టు అధ్యక్షుడు జె.రంగారెడ్డి, సభ్యులు కొక్కెరపాటి లక్ష్మణరావు, వనమా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవం

విస్సన్నపేట: కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవం సోమవారం విస్సన్నపేటలో నిర్వహించారు. తిరువూరు క్లస్టర్‌మేనేజరు సాంబశివమూర్తి యూనియన్ పరిధిలో పాడిరైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. గత సంవత్సరంలో అత్యధికంగా పాలు పోసిన రైతులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. పాల ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.



వైభవంగా తిరుకల్యాణ మహోత్సవం

మైలవరం: మైలవరంలోని శ్రీద్వారకా తిరుమల దేవస్థానం దత్తత దేవాలయంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి తిరుకల్యాణ మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం స్వామివార్లను శేషవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక భజన కార్యక్రమం, అనంతరం శోభాయాత్ర జరిగింది.





శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం (ఇన్‌సెట్) మైలవరంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారు

ఆలయ చరిత్ర ఇదీ..

మైలవరంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, విజయవాడ బ్రాహ్మణ వీధిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం క్రీస్తు శకం 12వ శతాబ్దంలో నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. కొండపల్లి సమీపంలో జరిగిన తవ్వకాలలో దొరికిన శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల రెండు విగ్రహాలలో ఒకటి విజయవాడ దేవాలయంలోనూ, మరొకటి మైలవరంలోనూ ప్రతిష్ఠించినట్లు పెద్దలు చెబుతున్నారు.

వంశపారం పర్య ధర్మకర్త, చైర్మన్ ఎస్వీ సుధాకరరావు ఆధ్వర్యంలో..

మైలవరం దేవాలయంలో స్వామివారిపై సూర్య కిరణాలు పడటం విశేషం. శ్రీ ద్వారకా తిరుమల దేవస్థానముల వంశపారం పర్య ధర్మకర్త, చైర్మన్ ఎస్వీ సుధాకరరావు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. కల్యాణ మహోత్సవంలో భాగంగా రాత్రి భజన, అన్నమాచార్య సంకీర్తన, బాలభారతి నాట్యమండలి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది. శ్రీ స్వామి వారి కల్యాణ మహోత్సవంలో శ్రీ ద్వారకా తిరుమల దేవస్థానం వేద పండితులు, అర్చక స్వాముల వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతుంది. అనంతరం గరుడ వాహనంపై గ్రామోత్సవం కనుల పండువగా నిర్వహిస్తారు.

ఘనంగా బాలరావమ్మ తల్లి తిరునాళ్లు ప్రారంభం



ఆగిరిపల్లి: మండలంలోని తోటపల్లిలో వేంచేసియున్న దుగ్గిరాల బాల రావమ్మ తల్లి తిరునాళ్లు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతలతో అభిషేకాలు, మండపారాధన, పల్లకీ సేవ ఆలయ అర్చకులు సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆగిరిపల్లి, కనసానిపల్లిలో వేంచేసియున్న దుగ్గిరాల బాల రావమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి సాయి పర్యవేక్షించారు.

నేడు బలివేలో ఉత్సవ ఏర్పాట్లపై సమావేశం

ముసునూరు: చారిత్రక ప్రసిద్ధ శైవ క్షేత్రం బలివేలో ఈనెల 24 నుంచి 28 వరకు జరుగనున్న మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై ఆలయ ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్ ఆధ్వర్యంలో అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ పామర్తి సీతారామయ్య తెలిపారు. ఉత్సవాల నోడల్ అధికారి తహసీల్దార్ కె.రాజ్‌కుమార్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో ఈ సమన్వయ సమావేశం జరుగుతుందన్నారు. అధికారులంతా తమ శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారంతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.











క్లుప్తంగా

సహిత విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): సమగ్రశిక్ష, జిల్లా పాఠశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సహిత విద్యపై గుంటుపల్లి డాన్‌బాస్కో పాఠశాలలో రెండురోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. నీతి అయోగ్‌లో భాగంగా ఆస్పిరేషన్ బ్లాక్ అయిన ఇబ్రహీంపట్నం ప్రాంతంలో దివ్యాంగుల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు, స్కాలర్‌షిప్ తదితర అంశాలపై శిక్షణ జరిగింది. దివ్యాంగులను గుర్తించే విధానంపై అవగాహన కల్పించారు. సమగ్రశిక్ష ప్రాజెక్ట్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో సునీత శర్మ, ఆస్పిరేషన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, రాష్ట్ర కోఆర్డినేటర్ వనజ, జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ఎంఈవో పుష్పలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టయోటా 'న్యూ క్యామ్రీ' వాహన శ్రేణి ఆవిష్కరణ



భవానీపురం(విజయవాడపశ్చిమ): టయోటా కిర్లోస్కర్ మోటార్ వాహనాల అధీకృత డీలర్ అయిన పృథ్వీ టయోటా గొల్లపూడి షోరూమ్‌లో టయోటా 'న్యూ క్యామ్రీ' వాహన శ్రేణి ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పృథ్వీ టయోటా సీఈఓ పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ టయోటా కొత్త న్యూ క్యామ్రీలో 2.5 లీటర్, 4 సిలెండర్ ఇంజన్ ఉంటుదని, అది గరిష్ఠంగా 222 బీహెచ్‌పీ శక్తిని, 221 ఎన్ఎం టార్క్ ఉత్పత్తిని అందిస్తుందని తెలిపారు. లీటర్‌కు 25 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని అన్నారు. ఇందులో స్పోర్ట్స్ ఎకో, నార్మల్ అనే మూడు డ్రైవింగ్ మోడ్లు ఉన్నాయన్నారు. టయోటా న్యూ క్యామ్రీ 6 కలర్ ఆప్షన్లలో లభిస్తుందని చెప్పారు. ఏడీఏఎస్, 10 అంగుళాల డిస్‌ప్లే, 360 డిగ్రీల కెమెరా కలిగి ఉంటుందన్నారు. కార్యక్రమంలో పృథ్వీ టయోటా కిర్లోస్కర్ మోటార్స్ ఫీల్డ్ మేనేజర్ చేమన్ శర్మ నవల, ఎండీ పృథ్వీ చంద్ర, జీఎం భాను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

- డెప్యూటీ డీఎంహెచ్ఓ ఉషారాణి
- నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



చెవుటూరు జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేస్తున్న ఉషారాణి



నూజివీడు హైస్కూల్‌లో మాత్రలు వేస్తున్న డెప్యూటీ డీఎం,హెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ

జి.కొండూరు: తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల వ్యాప్తంగా సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. జి.కొండూరు మండలం చెవుటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమానికి డెప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ జె. ఉషారాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వ్యక్తిగత పరిశుభ్రత వలన సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నారు. మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రసన్నరాణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కె.తాడేపల్లి(విజయవాడరూరల్): జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా కొత్తూరు తాడేపల్లి గ్రామంలోని సోమవారం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు పీహెచ్‌సీ డాక్టర్ మాధురీదేవి అల్బెండజోల్ టాబ్లెట్స్‌ను వేశారు. గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అల్బెండజోల్ ను వాడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ గోపాల్, వైద్యసిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైలవరం: ఆరోగ్యం పట్ల జాగ్రత వహించాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మందులు సోమవారం ఆరోగ్య సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి నులిపురుగుల నివారణకు మందులు వాడాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి ఆఫీసర్ ఎస్.ఉమామహేశ్వరరెడ్డి, చంద్రాల పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మైలవరం: మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ డీవార్మింగ్ డే సందర్భంగా విద్యార్థులకు అల్బెండజోల్‌టాబ్లెట్స్‌ను పంపిణీ చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీ రంగారావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వి.ఫణికుమార్, యూత్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ మేజర్ మన్నే స్వామి, కే హరిబాబు, జి.కొండూరు మండల హెల్త్ డిపార్ట్‌మెంట్ పి.కిశోర్, ఆశా వర్కర్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

నూజివీడు: పిల్లల్లో వచ్చే రక్తహీనత, కడుపులో నొప్పి నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ఒక్కటే మార్గమని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎం.నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మీర్జాపురం హైస్కూల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. గొల్లపల్లి హైస్కూల్‌లో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వైద్యాధికారి శ్రీనివాస్ గౌతమ్ ప్రారంభించారు. వైద్యాధికారి షేక్ నజ్మా, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, పద్మావతి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చాట్రాయి: మండల గ్రామాల్లో సోమవారం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగుల నివారణకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో మందులు పంపిణీ చేసినట్లు పీహెచ్‌సీ వైద్యులు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎంఈవో బ్రహ్మాచారి పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాల్టీలో సోమవారం వైద్యశాఖ సిబ్బంది జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్నం భోజన చేసిన అనంతరం విద్యార్థులకు ఆల్‌బెండజోల్ ట్యాబ్‌లెట్లు వేశారు. ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

తిరువూరురూరల్: మండలంలోని చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పిల్లలకు నులిపురుగు నివారణ మందులను సోమవారం పంపిణి చేశారు. 30 ప్రభుత్వ పాఠశాలలు, 26 అంగన్‌వాడీ కేంద్రాల్లో 2,359 మంది పిల్లలుండగా, 2244 మందికి ఈ మాత్రలు వేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి పూజిత, సూపర్‌వైజర్ మధుసూదనరెడ్డిల ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఆయాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిగిలిన విద్యార్థులకు 17న ఈ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు.

తిరువూరు: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో 13,425 మందికి సోమవారం ఆల్‌బెండజోల్ మాత్రలు వేశారు. మొత్తం 13,598 మందికి ఈ మాత్రలు వేయాల్సి ఉండగా, మిగిలిన వారికి ఈ నెల 17న అందజేస్తామని అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారి రేష్మాబేగం తెలిపారు. ఆరోగ్య పర్యవేక్షకుడు రవి, హెల్త్ విజిటర్ ఆశాబీ, ఏఎన్ఎంలు, వార్డు ఆరోగ్య కార్యదర్శులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూజివీడు: అల్బెండజోల్ మాత్రలను వేసుకోవడం ద్వారా పిల్లలను నులిపురుగుల బారి నుంచి కాపాడవచ్చని నూజివీడు డెప్యూటీ డీఎం, హెచ్ఓ డాక్టర్ ఆర్.లక్ష్మీనారాయణరావు పేర్కొన్నారు. సోమవారం నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో ఆయన ప్రారంభించారు. నూజివీడు డివిజన్‌లో 97,051 మందికి గాను 94,973 మందికి నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, బంగినపల్లి తోట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి తుమ్మల సురుచి, హెచ్‌వీ కుమారి, ఆశావర్కర్లు పాల్గొన్నారు. పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో కోనేరుపేట యూపీహెచ్‌సీ వైద్యాధికారి కొలుసు సౌమ్య పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ముసునూరు: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ముసునూరు, రమణక్కపేట పీహెచ్‌సీల బృందం ఆధ్వర్యంలో పాఠశాలల్లో పీహెచ్‌సీల వైద్యులు షకీనా ఇవాంజిలిన్, కరీముల్లా చిన్నారులకు నులి పురుగుల నివారణ మందులు వేశారు. సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి వైద్య ఖర్చులకు సాయం



విస్సన్నపేట: స్థానిక వికాస్ టెక్నో స్కూల్లో పదో తరగతి చదువుతున్నవిద్యార్థి బోన్ క్యాన్సర్ వ్యాధికి గురికాగా, అతని వైద్యఖర్చుల నిమిత్తం తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం ఆర్థికసాయం అందజేశారు. ఏలూరు జిల్లా చింతలపూడికి చెందిన కొట్టే రంజిత్‌కుమార్ బోన్ క్యాన్సర్ వ్యాధి చికిత్స నిమిత్తం వికాస్ విద్యా సంస్థల అధినేత ఎన్. నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రూ.1.70 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. పాఠశాల డైరెక్టర్ వేమనకుమారి, ప్రిన్సిపాల్ గోపీ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవరావు పాల్గొన్నారు.

పేదల పొట్టకొట్టిన కూటమి ప్రభుత్వం

తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి స్వామిదాసు



వినయ్‌కుమార్ పేరును అధిష్టానానికి ప్రతిపాదించామని ప్రకటిస్తున్న స్వామిదాసు

తిరువూరు: ఎన్నికల్లో గెలవడానికి అలవి కాని వాగ్దానాలిచ్చిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చాక చేతులెత్తేసి పేదలకు తీరని అన్యాయం చేశారని వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు విమర్శించారు. గంపలగూడెం మండల పార్టీ కార్యకర్తల సమావేశం సోమవారం తోటమూలలో స్వామిదాసు అధ్యక్షతన జరిగింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు పేదరిక నిర్మూలన ధ్యేయంగా ప్రవేశపెట్టిన పలు పథకాలు సత్ఫలితాలిస్తున్న తరుణంలో ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. జగన్ కంటే మెరుగైన పాలన అందిస్తామని బీరాలు పలికిన సీఎం చంద్రబాబు ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని చేతులెత్తేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గెలిచిన 8 నెలల్లోనే ప్రజల వ్యతిరేకత ఎదుర్కొంటున్న ప్రభుత్వంపై ఆందోళనలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. వైఎస్సార్ సీపీ అధిష్టానం ఆదేశాల మేరకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, పార్టీ పిలుపు ఇచ్చినపుడు కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు. కార్యకర్తల సూచన మేరకు కావూరి వినయ్‌కుమార్‌ను గంపలగూడెం మండల పార్టీ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానానికి ప్రతిపాదించినట్లు స్వామిదాసు ప్రకటించారు. నియోజకవర్గ పార్టీ ఎన్నికల పరిశీలకుడు నరెడ్ల వీరారెడ్డి, గంపలగూడెం మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు శామ్యూల్, నాయకులు చెన్నకేశవరెడ్డి, శేషగిరిరావు, చెరుకు నరసారెడ్డి, ఆలపాటి ఉమామహేశ్వరరావు, మందపాటి ఉమమాహేశ్వరరెడ్డి, బొల్లా కరుణాకర్, కోట దాసు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

బైక్, కారు ఢీ.. ఇద్దరికి గాయాలు

మైలవరం: మండలంలోని చంద్రాల శివారులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. సేకరించిన వివరాల ప్రకారం.. మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన ఓర్సు వెంకటేశ్వరరావు, కుంచం వెంకట్రావు సొంత పనిపై నూజివీడు ప్రయాణమై వెళుతున్నారు. మైలవరం మండలం చంద్రాల ఎన్ఎస్‌పీ కాలువ దాటిన తరువాత రెండు గట్ల మధ్య మెరక వద్ద నూజివీడు వైపు నుంచి వేగంగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి సీరియస్‌గా ఉండి కోమాలోకి వెళ్ళినట్లుగా తెలిసింది. కాగా గాయపడిన వారిని నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. కాగా కారు యజమాని పరారీలో ఉన్నాడు. దీనిపై మైలవరం పోలీస్‌లను వివరణ కోరగా అది మైలవరం పరిధిలోకి రాదని, నూజివీడు పరిధిలో నిదన్నారు.

కేసు నమోదు..

నూజివీడు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఘటనపై ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు నూజివీడు రూరల్ ఎస్ఐ లక్ష్మణ్‌బాబు సోమవారం రాత్రి తెలిపారు.

రహదారి భద్రత నిబంధనలు పాటించాలి

తిరువూరు: విద్యార్థులు, యువకులు బస్సుల్లో ప్రయాణించేటపుడు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని తిరువూరు ఆర్టీసీ డిపో మేనేజరు సుబ్రహ్మణ్యం కోరారు. స్థానిక ఆర్టీసీ బస్‌స్టాండులో సోమవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. బస్సులో ప్రయాణించేటపుడు తోటి ప్రయాణికులతో, ఆర్టీసీ సిబ్బందితో మర్యాదగా మెలగాలని, బస్సు ఆగినపుడు ఎక్కడం, దిగడం చేయాలని కోరారు. ఆర్టీసీ బస్సులను ఆదరించి గ్రామీణ ప్రాంతాలకు బస్సు సర్వీసులు పెరగడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు దోహదపడాలని విజ్ఞప్తిచేశారు. సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆశాజ్యోతి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సురక్ష కమిటీకి విరాళం



తిరువూరు: నేరాల నియంత్రణలో భాగంగా ఏర్పాటు చేసిన సురక్షా కమిటీకి తిరువూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొత్తూరు గంగాధర్ సోమవారం రూ.లక్ష విరాళం అందజేశారు. పట్టణంలోని ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలకు ఈ విరాళాన్ని వినియోగించనున్నట్లు పోలీసులు తెలిపారు. దుకాణదారులు నేరాల నివారణకు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సత్యనారాయణ కోరారు.

విజేతలకు బహుమతులు

మైలవరం: గ్రంథాలయ సేవలను విద్యార్థులు, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని బొర్రగూడెం ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీ నాగేశ్వరారవు తెలిపారు. మండలంలోని బొర్రగూడెం గ్రామం పరిధిలోని శ్రీదామర్ల త్యాగరాజు, కోమల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రాంథాలయం 7వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బాగా చదువుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండలంలోని చంద్రగూడెం పంచాయతీ పరిధిలోని పాఠశాలల విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు నాగరాణి, వసారామ్, నాని పాల్గొన్నారు.

విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్ల పంపిణీ

మైలవరం: డెమోక్రటిక్ పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని దాసుళ్ళపాలెం ఎంపీపీ పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి నాంచారమ్మ మాట్లాడుతూ ఉమ్మడి పీఆర్‌టీయూ, ఉపాధ్యాయుల సమస్యల సాధనలో నాయకులు సామాల యాదగిరి, ఎం.జగపతిరావు, బీరవల్లి ధర్మారెడ్డి, సామినేని హిమవంతరావు, భట్టాపురం మోహన్‌రెడ్డి, పాతూరి సుధాకరరెడ్డి తదితరులు చేసిన కృషిని ప్రశంసించారు. వారి అడుగు జాడల్లో డీపీఆర్‌టీయూ సంఘాన్ని బలోపేతం చేద్దామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు అందజేశారు. మండల శాఖ అధ్యక్షుడు కే కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్‌వీఎస్.రామకృష్ణారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, బీ రామదాసు, మండల కార్యవర్గ సభ్యులు టీ సునీత, డి.ఎస్.లక్ష్మీదేవి, హెచ్ఎం వి.పూర్ణిమ పాల్గొన్నారు.

సవరణ

[illegible] Shriram Finance Limited [illegible]

తిరువూరు | చింతల వెంకటరెడ్డి, అడ్వకేట్ & నోటరీ
తేది: 10-02-2025 | తిరువూరు. సెల్: 94407 64148

ప్రకటన

నా క్లయింట్ M/s .Shriram Finance Ltd,LABBIPET Branch, VJA, వారి పంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా ...

కృష్ణాజిల్లా, జి.కొండూరు మం. కోడూరు కాపుర[illegible] జంగం [illegible] గారి కుమారుడు జంగం ప్రవీణ్ గారు దఖలు దస్తావేజు నెంబర్ 4794 / 2021-SRO-మైలవరం ద్వారా పొందిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్ కు మార్టుగేజు చేయుచు జంగం ప్రవీణ్ గారి పేరు మీద లోన్ పొందియున్నారు. [illegible] regd.post విత్ ack due ద్వారా తెలియజేయగలరు. [illegible]

షెడ్యూలు : కృష్ణాజిల్లా, జి.కొండూరు మండలం, మైలవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా, కోడూరు గ్రామ పంచాయతీ లో [illegible] R.S.నెం. 202/7రు. [illegible] 8-32రు దాఖలా [illegible] 130.0 [illegible]

Y. VIJAYA KUMAR, Advocate,
20-4-21, Near Lotus Land Mark, Santhi Nagar,
VIJAYAWADA - 3. Ph : 99490 77010

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

తిరువూరు: తెలంగాణ రాష్ట్రం నుంచి తిరువూరు మీదుగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితుల్ని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు యువకులు రెండు ద్విచక్రవాహనాలపై తిరువూరు వైపు వస్తూ గంజాయితో పట్టుబడ్డారు. సత్తుపల్లి మండలం రేజర్లకు చెందిన జుంజునూరు తమ్మిరాజు, తిరువూరు చింతలకాలనీకి చెందిన చావల తమ్మిరాజు, లక్ష్మీపురానికి చెందిన మద్దిరాల లోకేష్‌ల వద్ద 250 గ్రా ముల గంజాయిలభ్యమైంది. వీరిపై కేసు నమోదు చేసి తిరువూరు కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ 11 రోజుల రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు. నిందితులపై రౌడీషీట్ తెరిచినట్లు తెలిపారు.

బాధితురాలికి పరామర్శ

ఇబ్రహీంపట్నం: లివర్ సమస్యతో బాధపడతున్న ఐదేళ్ల బత్తుల శరణ్యను గుంటూరు వైద్యశాలలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వేముల బేబీరాణి సోమవారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి శరణ్య ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. శరణ్య కుటుంబానికి వడ్డెర సంఘం ఆర్థికంగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వడ్డెర సంఘం సభ్యులు బత్తుల నాగేశ్వరావు, చల్ల పుల్లారావు, ఓర్సు ప్రేమిరాజు పాల్గొన్నారు.



వైభవంగా తిరుకల్యాణ మహోత్సవం

మైలవరం: మైలవరంలోని శ్రీద్వారకా తిరుమల దేవస్థానం దత్తత దేవాలయంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి తిరుకల్యాణ మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం స్వామివార్లను శేషవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక భజన కార్యక్రమం, అనంతరం శోభాయాత్ర జరిగింది.





శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం (ఇన్‌సెట్) మైలవరంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారు

ఆలయ చరిత్ర ఇదీ..

మైలవరంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, విజయవాడ బ్రాహ్మణ వీధిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం క్రీస్తు శకం 12వ శతాబ్దంలో నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. కొండపల్లి సమీపంలో జరిగిన తవ్వకాలలో దొరికిన శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల రెండు విగ్రహాలలో ఒకటి విజయవాడ దేవాలయంలోనూ, మరొకటి మైలవరంలోనూ ప్రతిష్ఠించినట్లు పెద్దలు చెబుతున్నారు.

వంశపారం పర్య ధర్మకర్త, చైర్మన్ ఎస్వీ సుధాకరరావు ఆధ్వర్యంలో..

మైలవరం దేవాలయంలో స్వామివారిపై సూర్య కిరణాలు పడటం విశేషం. శ్రీ ద్వారకా తిరుమల దేవస్థానముల వంశపారం పర్య ధర్మకర్త, చైర్మన్ ఎస్వీ సుధాకరరావు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. కల్యాణ మహోత్సవంలో భాగంగా రాత్రి భజన, అన్నమాచార్య సంకీర్తన, బాలభారతి నాట్యమండలి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది. శ్రీ స్వామి వారి కల్యాణ మహోత్సవంలో శ్రీ ద్వారకా తిరుమల దేవస్థానం వేద పండితులు, అర్చక స్వాముల వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతుంది. అనంతరం గరుడ వాహనంపై గ్రామోత్సవం కనుల పండువగా నిర్వహిస్తారు.

ఘనంగా బాలరావమ్మ తల్లి తిరునాళ్ల ప్రారంభం



ఆగిరిపల్లి: మండలంలోని తోటపల్లిలో వేంచేసియున్న దుగ్గిరాల బాల రావమ్మ తల్లి తిరునాళ్ల సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతలతో అభిషేకాలు, మండపారాధన, పల్లకీ సేవ ఆలయ అర్చకులు సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆగిరిపల్లి, కనసానిపల్లిలో వేంచేసియున్న దుగ్గిరాల బాల రావమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి సాయి పర్యవేక్షించారు.

నేడు బలివేలో ఉత్సవ ఏర్పాట్లపై సమావేశం

ముసునూరు: చారిత్రక ప్రసిద్ధ శైవ క్షేత్రం బలివేలో ఈనెల 24 నుంచి 28 వరకు జరుగనున్న మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై ఆలయ ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్ ఆధ్వర్యంలో అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ పామర్తి సీతారామయ్య తెలిపారు. ఉత్సవాల నోడల్ అధికారి తహసీల్దార్ కె.రాజ్‌కుమార్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో ఈ సమన్వయ సమావేశం జరుగుతుందన్నారు. అధికారులంతా తమ శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారంతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.









